# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM


మంగళవారం / 30.01.2024


## గంజాయి చాక్లెట్ల పట్టివేత



తెలంగాణవీణ, నార్సింగ్ : నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి చాక్లెట్లు కలకలం. కోకపేట్ ప్రాంతంలో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్. ఒరిస్సాకు చెందిన సోమ్యా రాజన్ గా గుర్తించిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు.ఒడిస్సా నుంచి హైదరాబాదుకు ఉపాధి కోసం వచ్చి గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్న సోమ్య రాజన్ను పక్క సమాచారంతో పట్టుకొని 40 గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని,ఓ అపార్ట్మెంట్లో కార్మికులకు అమ్ముతుండగా ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు అరెస్ట్ చేసారు.


## మహాత్మా గాంధీకి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ వీణ , హైదరాబాద్ : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రంలో ప్రముఖ నాయకులు, అధికారులు ఘనంగా నివాళి అర్పించారు. గాంధీజీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘన నివాళులర్పించారు. గాంధీ వర్ధంతి పురస్కరించుకుని లంగర్‌హౌస్ బాపూఘాట్ వద్ద సీఎం పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవిగుప్తా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, హైదరాబాద్ నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. సీఎం రేవంత్, గాంధీజీ వర్ధంతికి నివాళులర్పిస్తూ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. మహాత్ముడి సిద్ధాంతమే దేశానికి శ్రీరామ రక్ష అని అందులో పేర్కొన్నారు.


## గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారానికి హైకోర్టు బ్రేక్

తెలంగాణ వీణ , హైదరాబాద్ : గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారానికి తెలంగాణ హైకోర్టు బ్రేక్ వేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు కొత్త ఎమ్మెల్సీలతో ప్రమాణ స్వీకారం చేయించవద్దని ఆదేశాలు జారీ చేసింది. వచ్చే నెల 8వ తేదీ వరకు యథాతథస్థితిని కొనసాగించాలని తెలిపింది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను ప్రభుత్వం ప్రతిపాదించగా... గవర్నర్



తమిళిసై సౌందరరాజన్ సంతకం చేశారు. వారు ప్రమాణం చేయాల్సి ఉంది.అయితే వీరి నియామకాలను బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టులో సవాల్ చేశారు. గత ఎమ్మెల్సీ అంశం తేలే వరకు వారి ప్రమాణాన్ని నిలిపివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో యథాతథస్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించగా... నిబంధనల ప్రకారం లేదని గవర్నర్ తిరస్కరించారు. ఆ తర్వాత ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కోదండరాం, అమీర్ అలీఖాన్ పేర్లను ప్రతిపాదించగా గవర్నర్ ఓకే చేశారు. అయితే తమను తిరస్కరించడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ కొనసాగుతోంది. ఈ క్రమంలో వారు ప్రమాణానికి సిద్ధమవుతుండగా దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు.

## కాంగ్రెస్ పై హరీష్ రావు సెటైర్లు



తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశంలోనే నెంబర్ 1 స్థానానికి చేర్చే లక్ష్యంలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆసుపత్రుల నిర్మాణంతో పాటు, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందని,ఈ క్రమంలో వైద్య సిబ్బంది కొరత లేకుండా ఉండేందుకు మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫార్మాసిస్టు, ఇతర సిబ్బంది...స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్లు' ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే, తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడి చేస్తుండటం దౌర్భాగ్యమన్నారు. ఫిబ్రవరి 1, 2024 న గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇస్తామని పత్రికల సాక్షిగా ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ, దాని నుంచి విద్యార్థుల దృష్టి మరల్చేందుకే ముందు రోజున స్టాఫ్ నర్సులకు నియామకపత్రాల జారీ కార్యక్రమాన్ని హంగు ఆర్భాటంతో నిర్వహిస్తుందన్నారు. చేయని పనులకు డబ్బా కొట్టుకోవడం బదులు, ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలని కాంగ్రెస్ నేతలకు హితవు పలికారు హరీష్ రావు.

## బీజేపీ నేత హత్య కేసులో 15 మందికి మరణ శిక్ష

తెలంగాణవీణ,జాతీయం : కేరళలో రెండేళ్ల క్రితం సంచలనం సృష్టించిన బీజేపీ నేత హత్య కేసులో దోషులుగా తేలిన 15 మందికి మరణ శిక్ష విధించింది ఓ న్యాయస్థాం. నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాకు చెందిన వ్యక్తులకు ఈ మేరకు శిక్ష ఖరారు చేసింది. అలప్పుళలోని మావేళిక్కర అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి వీజీ శ్రీదేవీ ఈ మేరకు తీర్పు చదివారు.2021 డిసెంబరు 19న అలప్పుళలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రంజిత్ శ్రీనివాసన్ దారుణ హత్యకు గురయ్యారు. పీఎఫ్ఐ, ఎస్ డీపీఐ కార్యకర్తలు రంజిత్ ఇంట్లోకి



పాశవికంగా హత్య చేశారు. కేసు దర్యాప్తులో విచారించారు. వందలాది ఆధారాలు, వేలి ఫుటేజీల ఆధారంగా కేసును ఛేదించారు. కీలక ఆధారంగా నిలిచినట్లు సమాచారం. నిందితులందరికీ మానసిక పరీక్షలు సైతం ఎన్ఆర్ జయరాజ్ కేసు విచారణను పూర్తి దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం 15 శిక్ష విధించాలని ప్రాసిక్యూషన్ వాదించింది. పొందిన బృందం సభ్యులు అని తెలిపింది. దారుణంగా చంపేశారని, అత్యంత అరుదైన ఈ నేపథ్యంలో న్యాయసానం వారికి మరణ పరిసరాల్లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. భద్రతను పర్యవేక్షించారు.

చొరబడి కుటుంబసభ్యుల ఎదుటే అత్యంత భాగంగా 156 మంది సాక్షులను పోలీసులు ముద్రలు, శాస్త్రీయ ఆధారాలు, సీసీటీవీ నిందితుల గూగుల్ రూట్ మ్యాప్‌లు కేసులో విచారణ సందర్భంగా కోర్టు ఆదేశాలతో నిర్వహించారు. అలప్పుళ డిప్యూటీ ఎస్‌పీ చేసి ఛార్జ్‌షీట్‌ను కోర్టుకు సమర్పించారు. మందిని దోషులుగా తేల్చింది.దోషులకు గరిష్ఠ దోషులంతా హత్యలు చేయడానికి శిక్షణ తల్లి, భార్య, పిల్లల ఎదుటే రంజిత్‌ను నేరంగా పరిగణించి శిక్ష విధించాలని కోరింది. శిక్ష విధించింది. తీర్పు నేపథ్యంలో కోర్టు చెంగన్నూర్, కాయంకులం డిప్యూటీ ఎస్‌పీలు

## 'ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి బొమ్మ, బొరుసు'

తెలంగాణ వీణ , హైదరాబాద్ : బీఆర్ఎస్ హయాంలో అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు బీజేపీ నేత రఘునందన్‌రావు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం లీకులకు మాత్రమే పరిమితమవుతోందని విమర్శించారు. వీటిపై సమగ్ర దర్యాప్తు జరగకపోతే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక నాణేనికి బొమ్మ, బొరుసని తెలంగాణ సమాజం భావిస్తోందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు బీజేపీ నేత రఘునందన్‌రావు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం లీకులకు మాత్రమే పరిమితమవుతోందని విమర్శించారు. వీటిపై సమగ్ర దర్యాప్తు జరగకపోతే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక నాణేనికి



బొమ్మ, బొరుసని తెలంగాణ సమాజం భావిస్తోందని చెప్పారు. బీజేపీపై కేటీఆర్ ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని రఘునందన్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే.. వారికి దక్కే రాజ్యసభ స్థానాన్ని శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సీఐడీ అధికారులమంటూ ఐటీ కంపెనీ యజమాని కిడ్నాప్..

తెలంగాణ వీణ , హైదరాబాద్ : జేపి యాడ్స్ అనే అమెరికన్ బేస్డ్ ఐటీ కంపెనీలో ఏపీ సీఐడీ అధికారులమంటూ కంపెనీలోకి పది మంది వెళ్లినట్లు మాదాపూర్ డీసీపీ తెలిపారు. ఐటీ కంపెనీ యజమాని దగర నుంచి దాదాపు 10 కోట్ల రూపాయలను నకిలీ ఏపీ సిఐడి అధికారులు డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. రంజీత్ మాజీ ఉద్యోగితో కలిసి ఏపీ సీఐడీ అధికారులుగా వచ్చినట్లు చెప్పారు. అయితే, కర్నూల్ డీఐజీ ఆఫీసులో ఎస్సైగా పని చేస్తున్న సుజన్ తో కలిసి రంజీత్ ఈ కుట్ర చేశాడు. మీరు చాలా మందిని మోసం చేశారంటూ ఐడీ కార్డులను ఐటీ కంపెనీ యజమానికి నకిలీ సీఐడీ టీమ్ చూపించింది.అయితే, ఈ ముఠా మొత్తానికి ఎస్ఐ సుజన్ పక్కా ప్లాన్ చేసి దాన్ని అమలు చేసేలా చూశాడు అని మాదాపూర్ డీసీపీ తెలిపారు. డబ్బుల కోసమే ఎస్ఐ సుజన్ ఈ కిడ్నాప్



కేసులో కీలకపాత్ర పోషించాడన్నారు. కంపెనీ మేనేజ్‌మెంట్ కిడ్నాప్ చేసి హోటల్ కి తీసుకెళ్ళారు.. ఆ హోటల్ లోనే పది లక్షల రూపాయలు ట్రాన్సఫర్ చేయించుకున్నారు.. ఏజీపి యాడ్స్ గత కొన్నేళ్ళుగా ఉద్యోగాలను ఇప్పిస్తుంది.. ఏజీపి యాడ్స్ కు చెందిన దర్శన్, హరిప్రసాద్ లను హోటల్ కు నకిలీ సీఐడీ టీమ్ తీసుకెళ్ళింది. డబ్బులు తీసుకున్న తరువాత ముగ్గురిని సదరు టీమ్ వదిలేసింది. ఫేక్ సీఐడీ అధికారుల మంటూ చెప్పిన నిందితుల దగర నుంచి బయట పడిన తర్వాత దర్శన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు ఎనిమిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## స్కూల్‌కు గన్ తీసుకువచ్చి ఇద్దరు టీచర్లను కాల్చిచంపిన ఉపాధ్యాయుడు

తెలంగాణవీణ,జాతీయం : ఇద్దరు ఉపాధ్యాయులను అత్యంత దారుణంగా తుపాకీతో కాల్చి చంపాడు అదే స్కూల్‌లో పనిచేస్తున్న ఓ టీచర్. ఈ దారుణం ఝార్ఖండ్‌లోని గొడ్డా జిల్లాలో మంగళవారం వెలుగుచూసింది. కాగా, ఈ ఘటనలో కాల్పులకు తెగబడ్డ ఆ టీచర్ సైతం గాయపడ్డట్లు పోలీసులు తెలిపారు.రాజధాని రాంచీకి 300 కిలోమీటర్ల దూరంలోని పోరైయాహత్ ప్రాంతంలోని అప్‌గ్రేడెడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముగ్గురు టీచర్లు పనిచేస్తున్నారు. రోజులాగే మంగళవారం ఉదయం స్కూల్‌కు వచ్చిన వీరందరూ తరగతులు నిర్వహించుకుంటున్నారు. ఈ క్రమంలో ఉదయం 11 గంటల సమయంలో తనతో తెచ్చుకున్న ఓ తుపాకీతో తన సహోద్యోగులను కాల్చిచంపినట్లుగా పోలీసులు చెప్పారు. వారిని కాల్చిన అనంతరం అదే తుపాకీతో నిందితుడు కాల్చుకోగా, తీవ్రంగా గాయపడినట్లుగా గొడ్డా జిల్లా ఎస్పీ నాథు సింగ్ మీనా మీడియాకు వెల్లడించారు. అయితే, ఈ ఘటనకు సంబంధించిన కారణాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

మంగళవారం / 30. 01. 2024

https://epaper.telanganaveena.com/

AP DYNAMIC 5:00PM


## గాంధీ స్ఫూర్తితో క్విట్ జగన్‌ను అడ్డుకోవాలి



**తెలంగాణ వీణ , ఢిల్లీ :** మహాత్మా గాంధీ స్ఫూర్తితో క్విట్ జగన్‌ను అడ్డుకోవాలని ఎంపీ రఘురామ కృష్ణంరాజు అన్నారు. నేడు మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రఘురామ మీడియాతో మాట్లాడుతూ... గాంధీ సూచించిన మార్గాలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. గాంధీపై 124 A కేసు వందేళ్ల క్రితం పెట్టారని.. ఆ తర్వాత ఈ పనికిమాలిన ప్రభుత్వం తనపై 124 A కేసు పెట్టిందని రఘురామ కృష్ణంరాజు అన్నారు.తనపై చెత్త కేసులు పెట్టి కొట్టారని.. చంపాలని చూశారని మండిపడ్డారు. ఏపీ ప్రభుత్వం తీరుకన్నా బ్రిటిష్ వాడే నయమని చెప్పారు. బాక్సింగ్ దగ్గర ఫొటోస్ పెట్టించి వికృత ఆనందం పొందుతున్నారన్నారు. గాంధీకి నిజమైన నివాళి అంటే రాష్ట్రంలో మహిళలు, పురుషులు క్విట్ జగన్ నినాదంతో ఓటు అనే ఆయుధంతో టీడీపీ –జనసేన కూటమికి మద్దతు తెలపాలని రఘురామ అన్నారు.

## జగన్ లక్కీ నెంబర్ చెప్పిన ఆనం



**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :** తనకు మీడియా లేదని, సాక్షి టీవీ, సాక్షి పత్రిక తనవి కాదని ముఖ్యమంత్రి జగన్ నాటకాలు ఆడుతున్నారంటూ టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. సాక్షి మీడియా జగన్ దేనని, వైఎస్ కుటుంబం మొత్తానికి సాక్షిలో వాటాలు ఉన్నాయని ఆయన చెప్పారు. జగన్ లక్కీ నెంబర్ లక్ష అని... లక్ష రూపాయల పెట్టుబడితో ఆయన పెట్టిన కంపెనీలన్నీ వేల కోట్లకు చేరుకున్నాయని అన్నారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

జగతి పబ్లికేషన్స్ కూడా లక్ష రూపాయల పెట్టుబడితో ప్రారంభించినదేనని వెంకటరమణారెడ్డి అన్నారు. ఇందులో విజయసాయిరెడ్డి రూ. 35 వేలు, జె.జగన్ మోహన్ రెడ్డి రూ. 30 వేలు, కామత్ అనే వ్యక్తి రూ. 35 వేలు పెట్టుబడి పెట్టారని తెలిపారు. తొలుత సాక్షి డైరెక్టర్ గా విజయసాయిరెడ్డి ఉన్నారని, ఆయన రాజీనామా చేసిన తర్వాత జగన్ డైరెక్టర్ అయ్యారని చెప్పారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కూడా డైరెక్టర్ గా పని చేశారని తెలిపారు. ప్రస్తుతం వైఎస్ భారతి డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారని చెప్పారు. భార్య డైరెక్టర్ గా ఉన్న సాక్షితో జగన్ కు సంబంధం లేదా? అని ఎద్దేవా చేశారు. సాక్షితో తనకు సంబంధం లేదని జగన్ పచ్చి అబద్ధాలు చెపుతున్నారని విమర్శించారు.


## రాజ్యసభకు చిరంజీవి...?



**తెలంగాణ వీణ , సినిమా :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ ఆసక్తికర అంశం తెరపైకి వచ్చింది. చిరంజీవిని ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు పంపించాలన్నది బీజేపీ ప్రణాళిక అంటూ ప్రచారం జరుగుతోంది. త్వరలో 15 రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు జరగనుండగా, ఒక్క ఉత్తరప్రదేశ్ లోనే 10 రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. తెలంగాణ బీజేపీ నేత డాక్టర్ లక్ష్మణ్ యూపీ నుంచి రాజ్యసభకు వెళ్లారు. ఇప్పుడు చిరంజీవిని కూడా యూపీ కోటాలోనే రాజ్యసభకు పంపాలని కమలనాథులు భావిస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. అయితే, చిరంజీవి ఈ ప్రతిపాదనను ఎంతవరకు అంగీకరిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

చిరంజీవి గతంలో ప్రజారాజ్యం పార్టీ పెట్టి, ఏపీలో కొన్ని సీట్లు గెలిచి, ఆపై తన పార్టీని కాంగ్రెస్ లో కలిపేశారు. యూపీఏ హయాంలో చిరంజీవి కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా పనిచేశారు. అప్పట్లో రాజకీయాల్లోకి వెళ్లిన కారణంగా 10 ఏళ్లు సినిమాలకు దూరమైన చిరంజీవి... మళ్లీ ఖైదీ నెం.150తో రీఎంట్రీ ఇచ్చారు. వరుస సినిమాలతో ఊపుమీదున్నారు. ఇప్పుడు మరోసారి రాజకీయాల్లోకి ఆయన వెళతారా అన్నది చర్చనీయాంశంగా మారింది .

## వైసీపీ, జనసేన ఫ్లెక్సీ వార్



**తెలంగాణ వీణ , విజయవాడ :** విజయవాడలో వైసీపీ, జనసేన పార్టీల మధ్య ఫ్లెక్సీ వార్ నెలకొంది. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎలక్షన్స్ కు సిద్ధమంటూ వైసీపీ పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.అధికార పార్టీ వైసీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల పక్కనే జనసేన పార్టీ నేతలు కూడా ఫ్లెక్సీలు, బ్యానర్లను ఏర్పాటు చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో పాటు వంగవీటి ఫొటోలను ఫ్లెక్సీల్లో పెట్టిన జనసేన నేతలు మనల్ని ఎవడ్రా ఆపేది అంటూ క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫ్లెక్సీల వ్యవహారం విజయవాడ రాజకీయాల్లో సంచలనంగా మారింది.

## నన్ను చంపేస్తామని బెదిరిస్తున్నారు..



**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :** టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను చంపేస్తామని బెదిరింపులు వస్తున్నాయన్నారు. తనకు ప్రాణహాని ఉందని భావించి.. రివాల్వర్ లైసెన్స్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఎస్పీ గన్‌మెన్‌ను ఇస్తామని చెప్పారని.. కానీ వద్దని తానే చెప్పానన్నారు. ఎందుకంటే తాను ఎక్కడ ఉన్నానో వారే ఉప్పందిస్తారనే భయం తనకు ఉందన్నారు. తల్లి ,చెల్లి, బాబాయ్ అనే తేడా లేదు.. అయ్యన్నపాత్రుడు ఒక లెక్కా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. షర్మిలకు సెక్యూరిటీని పెంచాలన్నారు అయ్యన్నపాత్రుడు. షర్మిలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆస్తిలో వాటా రాశారని..ఈడీ అటాచ్‌మెంట్‌లో ఉన్న ఆస్తులు చేజారిపోతాయనే భయం జగన్‌కి ఉందన్నారు. అవి చేజారిపోతే షర్మిలకు రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన వాటాను పంచకుండా ఆపుతున్నారని చెప్పుకొచ్చారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని తీసుకు వచ్చి కోర్టులతో పనిలేదనే రీతిలో జగన్ వ్యవరిస్తున్నారన్నారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా తన కుమారుడు విజయ్ దరఖాస్తు చేసుకున్నారని.. అధిష్టానం పరిశీలన చేస్తోందన్నారు. విజయ్ మాజీ ఎన్నికల కమిషనర్ టీఎన్ శేషన్ దగ్గర రెండేళ్లు శిక్షణ పొందారని.. అన్ని విధాలుగా చూస్తే విజయ్ సమర్థుడు అన్నారు. తన కుమారుడిని ఆదరించాలని కోరారు.

సీఎం జగన్ సిద్ధం సభలో క్యాట్ వాక్ చేయడానికి శిలువ ను ఉపయోగించుకుంటారా.. జగన్ ముఖ్యమంత్రా పగటి వేషగాడా అంటూ మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో ఏమి పొడిచావో చెప్పగలవా.. రాష్ట్రానికి భస్మాసుర హస్తం జగన్.. విశాఖ నుంచి భీమిలి బీచ్ వరకూ ఏస్థలాన్నైనా వదిలిపెట్టావా అంటూ ఆరోపించారు. సీఎం జగన్ ఓ ఇంటర్వ్యూ లో సంతోషంగా వెళ్లిపోతానన్న కామెంట్స్‌ను గుర్తు చేశారు. ఎక్కడికి వెళ్లిపోతావు.. ఎక్కడ దాక్కున్నా లాక్కొని వస్తామన్నారు. ఎస్సీ యువకుడ్ని పొట్టన పెట్టుకున్న వ్యక్తిని పక్కన పెట్టుకుని అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం దారుణమన్నారు. తాండవ రిజర్వాయర్ కు నీరురాకుండా చేయాలని చూస్తున్నరని..99% హామీలు నెరవేర్చానన్నావు ఎలా నమ్మాలని ప్రశ్నించారు అయ్యన్నపాత్రుడు. రైల్వే జోన్ తెస్తానని.. అమరావతే రాజధాని న్నారని.. ప్రత్యేక హోదా సాధిస్తాన్నారు , సీపీఎస్ రద్దు చేస్తానన్నారు. జాబ్ కేలండర్ అన్నారు.. 2లక్షల 30 వేల ఉద్యోగాలన్నారు.. అసలు ఏదీ జరగలేదన్నారు. పోలీసులతో తప్పుడు పనులు చేయించారని.. పోలీసులను కూడామోసం చేశారన్నారు. సంక్షేమ పింఛన్‌పై ఇచ్చిన మాట నెరవేర్చుకోలేదన్నారు. ఐదేళ్లలో ఒక్కో పెన్షన్ దారుడికి రూ.25,600 నష్టం కలిగించేలా చేశారని.. ఏపీలో 8,600 కోట్లు బ్రాందీ షాపుల నుంచి అప్పులు తెచ్చారన్నారు.

30 లక్షల మందికి ఇళ్లు కట్టానని చెప్పారని.. ఒక్కో ఇంటికి నిర్మాణానికి కేంద్రం నుంచి రూ.లక్షా 50 వేలు ఇచ్చారని.. ఇవన్నీ జగన్ ఇచ్చినట్లు ఎలా చెప్పుకుంటారన్నారు. విశాఖలో 125 చోట్ల స్థలాలు అమ్మేసి 25 వేల కోట్లు తెచ్చుకున్నారని.. గాదిరాజు ప్యాలెస్‌ను స్వాధీనం చేసుకోవాలని చూశారని.. పైకి మాత్రం ఏదీ జరగలేదనే రీతిలో వైఎస్సార్‌సీపీ నేత కేకే రాజు ప్రెస్ మీట్ పెట్టించారన్నారు. ఏది నచ్చితే అది లాగేసుకుంటారన్నారు. రైతుల పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలు ఎందుకని.. పొలాల్లో ఉన్న సర్వేరాళ్లపై జగన్ ఫోటో ఎందుకని ప్రశ్నించాం. స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు ఇవ్వకపోవడం ఎక్కడైనా చూశామా.. ఒరిజినల్ పత్రాలు లేకుండా బ్యాంకులు అప్పులిస్తాయా అంటూ ప్రశ్నించారు.

## విశాఖ టీచర్ ప్రశ్నకు ప్రధాని మోదీ ఆసక్తికర సమాధానం

**తెలంగాణ వీణ , జాతీయం :** సోమవారం జరిగిన పరీక్షాపే చర్చ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ.. దేశవ్యాప్తంగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలపై ఒత్తిడి పెంచొద్దని తల్లిదండ్రులకు మోదీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మ్యూజిక్ టీచర్ సి. సంపత్‌రావు అడిగిన ప్రశ్నకు ప్రధాని ఆసక్తికర సమాధానం ఇచ్చారు. విద్యార్థి, ఉపాధ్యాయుడి మధ్య అనుబంధం.. తరగతి గది, పరీక్షల వరకే పరిమితం కారాదని పేర్కొన్నారు. ఇరువురి మధ్య ఆత్మీయబంధం నెలకొనాలని మోదీ సూచించారు. 'పరీక్షల సమయంలో తీవ్ర ఒత్తిడికి గురువుతోన్న విద్యార్థుల్లో ఆందోళన తొలగించాలన్నదే నా లక్ష్యం.. అందుకు మార్గనిరేశం చేయండి' అంటూ సంపత్‌రావు విజ్ఞప్తి చేశారు. దీనికి ప్రధాని సమాధానం ఇస్తూ... 'ఉపాధ్యాయుడు, విద్యార్థి మధ్య బంధం తరగతి గది, పరీక్షల వరకే పరిమితం కాకూడదు.. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ఉపాధ్యాయులను విద్యార్థులు సంప్రదించి తమ మనసులోని సందేహాలను చెప్పుకొనే పరిస్థితి ఉండాలి.. అలాంటి సంబంధం ఉంటే పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనయ్యే పరిస్థితి ఉండదు. విద్యార్థుల ప్రతిభచూపినప్పుడు టీచర్లు వారి ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు తెలియజేస్తే మొత్తం వాతావరణమే మారిపోతుంది' అని ప్రధాని అన్నారు. తల్లిదండ్రులకు హితవు పలికారు. ఇతర పిల్లలను పోలుస్తూ తల్లిదండ్రులు, టీచర్లు, బంధువులు ఇలా ప్రతి ఒక్కరి నుంచి వచ్చే రన్నింగ్ కామెంట్రీతో వారిలో ప్రతికూల ఆలోచనలు మొదలై.. అది వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

## పంచదార బొమ్మలా...

# అనుపమ



**తెలంగాణ వీణ , సినిమా :** అనుపమ పరమేశ్వరన్ .. కుదురైన రూపం .. కుందనపు బొమ్మలాంటి లావణ్యం ఆమె సొంతం. 'ప్రేమమ్' మలయాళ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన దగ్గర నుంచి తన ప్రయాణం ఆపకుండా ఆమె ముందుకు వెళుతూనే ఉంది. ఒకవైపున తెలుగు సినిమాలు చేస్తూనే, మరో వైపున తమిళ .. మలయాళ భాషల్లో గ్యాప్ రాకుండా చూసుకుంటోంది. అనుపమ మోడ్రన్ డ్రెస్సుల్లోను .. సంప్రదాయ బద్ధమైన చీరకట్టులోను అందంగా కనిపిస్తుంది .. అరవిందంలా వికసిస్తుంది. అందువల్లనే ఈ రెండు తరహా పాత్రలను ఆమెకి ఇవ్వడానికి మేకర్స్ ఆసక్తిని చూపిస్తూ ఉంటారు. అలా పట్టుచీరకట్టులోని ఆమె పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. కుర్రాళ్ల హార్ట్ వాల్స్ పై పోస్టర్లుగా వెలుస్తున్నాయి.

వరుసగా అనుపమ ఇచ్చిన ఈ స్టిల్స్ చూస్తే, అందం .. అల్లరి ఒక్కచోటునే ఉన్నట్టుగా అనిపిస్తోంది కదూ. ఆకర్షణీయమైన రూపంతో .. మనసులు కొల్లగొట్టే కోలకళ్లతో తన అభిమానులుగా మార్చేసుకుంటోంది. ఆమె నుంచి త్వరలో ప్రేక్షకుల ముందుకు రావడానికి 'ఈగల్' .. 'టిల్లు స్క్వేర్' రెడీ అవుతున్నాయి. ఈ సౌందర్య శిల్పానికి సక్సెస్ కూడా తోడవుతుందేమో చూడాలి మరి.